క్లుప్తంగా

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

జిల్లా కౌన్సిల్ సభ్యుడు పీసరి సతీశ్‌రెడ్డి



నియామక పత్రం అందజేస్తున్న సతీశ్‌రెడ్డి

షాబాద్: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కౌన్సిల్ సభ్యుడు పీసరి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో 225 పోలింగ్ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా నాగరాజు యాదవ్‌ను ఎనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజీవ్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొత్తూరు: కొత్తూరు పట్టణంలో 11కేవీ లైన్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పనుల కారణంగా కొత్తూరు పట్టణంలో ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, చేగూరు ఇండస్ట్రీయల్ ఫీడర్‌లో సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అంతరాయం కారణంగా రైతులు, ప్రజలు, వ్యాపారులు తమకు సహకరించాలని ఏఈ కోరారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

మండల వ్యవసాయాధికారి రామశివరావు

నందిగామ: రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామశివరావు పేర్కొన్నారు. నందిగామలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్‌లతో ఈ నెల 13 లోపు స్థానిక రైతు వేదికలో ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు దారుల వయసు18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల లోపు అర్హులని తెలిపారు. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొందుర్గులో..

కొందుర్గు: కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోనివారు, 2025, జూన్ 5 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు



కొందుర్గు కస్తూర్బా పాఠశాల వద్ద ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరా

కొందుర్గు: షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ సొంత ఖర్చులతో శనివారం కొందుర్గు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. ఈ పాఠశాల గ్రామానికి దూరంగా ఉండటం, చుట్టూ పొదలు, పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ నిస్సి షెకీనా, ఉపాధ్యాయులు సయ్యద్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రేమానుబంధానికి ప్రతీక రక్షాబంధన్

ప్రేమానుబంధానికి ప్రతీక రక్షాబంధన్. శనివారం చేవెళ్ల, షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లె, అన్నాతమ్ములకు రాఖీలు కట్టారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కలకాలం ఈ బంధం ఇలాగే కొనసాగాలని ఆశీర్వచనం తీసుకున్నారు.



మొయినాబాద్ రూరల్: అమ్డాపూర్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



షాబాద్: నాగర్‌గూడలో అన్నాతమ్ముళ్లకు రాఖీలు కడుతున్న సోదరిమణులు



కొందుర్గు: రావిర్యాలలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



షాద్‌నగర్: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న కాంగ్రెస్ మహిళా నాయకులు



షాబాద్: హైతాబాద్ మాజీ సర్పంచ్ కావలి మల్లేశ్‌కి రాఖీ కడుతున్న సోదరి



చేవెళ్ల: దామరగిద్దలో తమ్ముడికి రాఖీ కడుతున్న చిన్నారి



మొయినాబాద్: తమ్ముళ్లకు రాఖీ కడుతున్న చిన్నారి



నందిగామ: సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారి



కేశంపేట: రాఖీలు కట్టుకుంటున్న చిన్నారులు



షాబాద్: మద్దూరులో తమ్ముడికి రాఖీ కడుతున్న సోదరి



మొయినాబాద్: హిమాయత్‌నగర్ స్వీట్ షాప్‌లో కొనుగోళ్ల సందడి



చేవెళ్ల: రాఖీ కడుతున్న చిన్నారులు



షాద్‌నగర్: ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి ఇంట్లో..

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలోని పెద్దమ్మ గుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..చాలా కాలంగా కాలనీలో ప్రజలు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున మెటీరియల్‌ను మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్ వైర్, విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ వినోద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, చందులాల్, శంకర్, కత్తి చంద్రశేఖర్, మేకల వెంకటేష్, ఖదీర్, కట్టా వెంకటేశ్, నరేశ్, మాధవులు, రాజమణి, జగదీష్, రాజు, మోనప్ప, వాసు, శ్రీధర్, యాదయ్య, మధు, అశోక్, నరేశ్, యూసుఫ్, అశోక్, బచ్చల నరేష్, ఇబ్రహీం, మంగ మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యదర్శిగా అభిషేక్

ఇబ్రహీంపట్నం: బీజే పీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శిగా అభిషేక్‌ను నియమించామని ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. పదవి వచ్చేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాధిత కుటుంబానికి చెక్కుఅందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం పడకల్ వాసి కుట్టి జంగమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుంచి రూ.60 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు నీలకంఠ, మంజునాథ్, శశాంక్, దీక్షిత్, సాయిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం



చేవెళ్ల: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యూత్ కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యమని యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అండగా యూత్ కాంగ్రెస్ పనిచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు మహిపాల్, మండల అధ్యక్షుడు కార్తిక్‌రెడ్డి, నాయకులు మహేందర్‌గౌడ్, శ్రీకాంత్, క్రిష్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, సమతా రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పాండు, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే..

మొయినాబాద్ రూరల్: దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షాబాద్ దర్శన్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి యువత కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, అశోక్‌యాదవ్, మల్లేష్‌గౌడ్, అజయ్‌రెడ్డి, రాజుగౌడ్, యాదగిరి, విజయ్‌రెడ్డి, యాదగిరిచారి, పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్‌రెడ్డి శంకర్‌పల్లి చౌరస్తాలో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, శరత్‌రెడ్డి, మనీశ్ రెడ్డి, శివ, రఘునందన్‌రెడ్డి, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ పథకంతోనే సొంతింటికల

రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి



లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

చేవెళ్ల: ఇందిరమ్మ పథకంతోనే నిరుపేదల సొంతింటి కల సాకరమవుతుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన ఇంటి నిర్మాణ పనులను వారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందజేస్తుందన్నారు. అర్హులకు మంజూరు కాకపోతే రెండో విడతలో మంజూరు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, గ్రామ నాయకులు కె. శ్రీనివాస్, మల్లారెడ్డి, మైపాల్, సత్యనారాయణ, విఠల్, గ్లో శ్రీను, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, చంటి, శ్రీనివాస్, రమేష్, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూలు పూర్ణిమ గాయత్రీయజ్ఞం

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ భక్తమార్కండేయస్వామి దేవాలయంలో శనివారం నూలుపూర్ణిమ గాయత్రీయజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీయులు యజ్ఞోపవీతధారణ చేశారు. అనంతరం పదోతరగతి, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను పద్మశాలీసంఘం, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు, మండల పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, నాయకులు శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, శ్రీదర్, యాదగిరి, చెర్కు రవి, యాదగిరి, గుజ్జరి ప్రవీణ్, శ్రీధర్, కోట అశోక్, మధు, బావండ్ల శంకర్, భాస్కర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు ఏకం కావాలి

బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ



శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేస్తున్న బర్క కృష్ణ తదితరులు

షాబాద్: రాజ్యాధికారం దిశగా బీసీలు ఏకం కావాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జిట్టే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సిద్దాపురం శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు మల్లేశ్, యువజన కమిటీ అధ్యక్షుడిగా చిన్నమౌని రాజేందర్, ఉపాధ్యక్షుడిగా సిద్ధాపురం నాగేశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ..హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తామన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న తమకు అన్ని విధాలా అన్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండల అధ్యక్షుడు కమ్మరి దయాకర్‌చారి, ఉపాధ్యక్షుడు మీరంపల్లి బాల్‌రాజ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు సుదర్శన్, వెంకటేష్‌గౌడ్, నర్సింహులు, లింగం, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కడుమూరు మహేందర్, మల్లేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

ట్రాఫిక్ జాం

- స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ఎదుట అంతరాయం
- స్కూల్లో పార్కింగ్ లేకపోవడంతోనే సమస్య
- విద్యార్థుల కోసం వచ్చిన తల్లిదండ్రులు రోడ్డుపై నిలిపిన వాహనాలు
- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు, స్థానికులు
- పట్టించుకోని అధికారులు



స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ఎదుట నిలిచిపోయిన వాహనాలు

మొయినాబాద్: మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్‌నగర్ చౌరస్తాలోని స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ముందు ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం హాస్టల్లో ఉండే విద్యార్థులను కలిసేందుకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వచ్చారు. వారి వాహనాలను హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపైనే నిలపడంతో అంతరాయం ఏర్పడి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బదులు పడ్డారు. రహదారికి ఇరుపక్కల వాహనాలు పార్క్ చేయడంతో సుమారు అరగంటపాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ రోడ్డుపైనే పార్క్ చేస్తున్న వాహనాలను పట్టించుకోలేదు. పాఠశాలలోని హాస్టల్ విద్యార్థుల వద్దకు వచ్చే తల్లిదండ్రుల వాహనాలు నిలిపేందుకు పాఠశాల ఆవరణలో పార్కింగ్ సౌకర్యం కల్పించలేదు. దీంతో వారు రోడ్డుపైనే నిలపడంతో స్థానికులు, ఇతర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికోసారి ఇదే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.